## వాసవీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గౌరిశెట్టి చంద్రశేఖర్



చంద్రశేఖర్ గుప్తాను గజమాలతో సత్కరిస్తున్న చిలక ఉపేందర్ రెడ్డి, తదితరులు

ఆర్కే పురం, మే 28: వాసవీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా 18వ సారి ఎన్నికైన గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తాను సామాజిక సేవ వేత్త చిలక ఉపేందర్ రెడ్డి గజమాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, 35 సంవత్సరాలుగా కాలనీ అభివృద్ధి కోసం కృషిచేసిన చంద్రశేఖర్ గుప్తాను కాలనీవాసులు అధ్యక్షుడిగా మరోసారి ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. 35 సంవత్సరాలుగా చంద్రశేఖర్‌ను కాలనీవాసులు ఎన్నుకుంటున్నారంటే ఆయన కాలనీని ఎంత అభివృద్ధి చేశారో తెలుస్తోందన్నారు. కాలనీ అభివృద్ధి చేయడంలో చంద్రశేఖర్ గుప్తా కృషి మరువలేనిదన్నారు. కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింప చేయడంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. ఇక పైన కూడా చంద్రశేఖర్ నేతృత్వంలో వాసవీ కాలనీ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## క్వార్టర్స్‌లోకి ప్రాథమిక పాఠశాల తరలించాలి



సైదాబాద్ మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి

సైదాబాద్, మే 28: గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలను బి బ్లాక్ గవర్నమెంట్ క్వార్టర్స్‌లకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బుధవారం సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీకి సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణరవీందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేసవి సెలవులు పూర్తికావొస్తున్నాయని, త్వరగా తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండి విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని, అందుకోసం అవసరమైన తరలింపు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అదనపు సౌకర్యాలకు ఏర్పాట్లు చేయాలని తహసీల్దార్‌ను కోరారు.

# మైనింగ్‌కు అనుమతులు ఇవ్వొద్దు

## - ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు ఆందోళన

కందుకూరు ,మే 28 : పొలాల సమీపంలో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని రైతులు ఆందోళన చేశారు. మండంలోని కందుకూరులో మైనింగ్ అనుమతులపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. కందుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 333/ఈఈ/1/1/1, 338/అఅ/2/1, 339/అఅఅ/1,339/ ఈ/2,339/అ/3,339/ఈఈ లో ఓపెన్ కాస్ట్ పద్ధతిలో 4.75 హెక్టార్ల విస్తీర్ణంలో మెస్సర్స్ గాంగే మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గనుల తవ్వకానికి అనుమతి కోసం ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, మైనింగ్ ఈఈ వెంకట నర్సయ్య, తహసీల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వ్యవసాయ బోర్లు పూడ్చుక పోతాయని, పంట పొలాలలో దుమ్ముధూళితో నష్టపోతామని మాజీ ఎంపీటీసీ, రైతు సరికొండ పాండు వ్యతిరేకించారు. 15 సంవత్సరాల నుండి మైనింగ్ పనుల ఆగిపోవడంతో వ్యవసాయ బోర్లలో సమృద్ధి నీరు ఉండి, పంటలు పండుతున్నాయని మాజీ ఉపసర్పంచ్ గుండ్ర సుధాకర్ రెడ్డి తెలిపారు. మైనింగ్‌తో రెండు




కందుకూరులో ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న జగదీశ్వర్ రెడ్డి

బోర్లలో నీరు లేకుండా పోయిందని, బ్లాస్టింగ్‌తో పాడి ఆవులు, గేదెలు, అమ్ముకున్నానని ఎన్టీఆర్ నగర్ తండా రైతు లచ్చునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు, సమీపంలోని రైతులు లేకుండా నగరం నుండి కిరాయికి తెచ్చిన వారితో అభిప్రాయాలు తీసుకోవడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, మైనింగ్ అనుమతుల కోసం నివేదికలను మైనింగ్ శాఖ, పర్యావరణ ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. రైతులు, ప్రజలు మీ వ్యక్తిగత అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా అందించాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, మైనింగ్, పోలీస్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం ఎదుట ధర్నా

సైదాబాద్, మే 28: సింగరేణి కాలనీలో సీసీ రోడ్డు వేయకుండానే బిల్లుల స్వాహా చేసి, అవినీతికి పాల్పడ్డ కాంట్రాక్టర్ పై, అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ గురువారం సౌత్ జోన్ చార్మినార్ జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. జీహెచ్ఎంసీలో అవినీతికి పాల్పడ్డ ఇంజనీరింగ్ అధికారులపై, కాంట్రాక్టర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావునిస్తోందని, స్వయంగా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు శాఖా పరమైన చర్యలు తీసుకోలేదన్నారు. జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జోనల్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలి: ఎమ్మెల్యే

సైదాబాద్ మే 2 8: వర్షాకాలంలో బస్తీవాసులకు వరద నీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అధికారులను ఆదేశించారు. సైదాబాద్ డివిజన్ పరిధిలోని శంకేశ్వర్ బజార్ మందిర్, మసీదు వద్ద ఉన్న నాలాను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద నీరు వచ్చినప్పుడల్లా లోతట్టు ప్రాంతాలైన శంకేశ్వర్ బజార్ సాయి, గంగ నగర్ కాలనీ, సాయిరాం నగర్ తదితర ప్రాంతాలు వరద నీటితో మునిగిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకోసం వరద నీటి కాలువలో పూడికతీత పనులను చేపట్టాలని, వ్యర్థాలను తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వరద నీటిని క్రమ పద్ధతిలో నాలాలో పోయే విధంగా తగు చర్యలు తీసుకొని అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. బస్తీల్లో వర్షాకాలంలో నీరు నిలిచి ఉండడం వల్ల దుర్గంధం వ్యాపించి ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు వెంకన్న, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



వరద నీటి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల, కార్పొరేటర్ అరుణ

## జ్యోతిష్యం పేరుతో మహిళను మోసగించిన వ్యక్తి అరెస్ట్




వివరాలు వెల్లడిస్తున్న నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ సూర్య నాయక్

మన్సూరాబాద్, మే 28: జ్యోతిష్యం పేరుతో మహిళను మోసగించి బంగారు గొలుసును అపహరించిన వ్యక్తిని నాగోల్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన సిరిగిరి సాయికుమార్ అలియాస్ సాయిరాజ్ (33) ప్రస్తుతం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి, బోడుప్పల్ లో నివాసం ఉంటున్నాడు. వృత్తిరీత్యా జ్యోతిష్యం చెబుతుంటాడు. నాగోల్ జైపురికాలనీలో జ్యోతిష్యాలయం నడుపుతున్నాడు. జ్యోతిష్యం చెప్పగా వచ్చే డబ్బులతో కుటుంబ పోషణ కష్టంగా మారి ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో జ్యోతిష్యం పేరుతో ప్రజలను మోసగించి డబ్బులను సంపాదించాలని పథకం వేసుకున్నాడు. ఇటీవల తన వద్ద జ్యోతిష్యం చెప్పించుకునేందుకు వచ్చిన ఓ మహిళను మాయ మాటలతో నమ్మించి ఆమె వద్ద ఉన్న నాలుగు తులాల బంగారు నల్లపూసల గొలుసును అపహరించుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడైన సిరిగిరి సాయికుమార్‌ను బుధవారం ఉదయం బోడుప్పల్‌లోని ఆయన నివాసంలో పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నుంచి 4 తులాల బంగారు నల్లపూసల గొలుసు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ అదృశ్యం



కోవాకుల తిరుమలేశ్(డ్రైవర్)

హయత్‌నగర్, మే 28 : ఇంటి నుండి విధులకు వెళ్లిన ఓ ఆర్టీసీ డ్రైవర్ అదృశ్యమైన సం ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్‌కు చెందిన కోవాకుల తిరుమలేశ్(43) ముషీరాబాద్ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి 12 ఏళ్ల క్రితం వరలక్ష్మితో వివాహం కాగా ఇద్దరు పిల్లలు జన్మించారు. ప్రతి రోజు ఉదయం డ్యూటీ నిమిత్తం తిరుమలేశ్ ఇంటి నుండి వెళ్లి తిరిగి వస్తుంటాడు. ఈ నెల 12న తెల్లవారు జామున 3:30 గంటలకు డ్యూటీకి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన అతను సాయంత్రానికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద, విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డిపో వద్ద వెతికినా దొరకలేదు. భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
I.A. No.333 OF 2024
IN
O.S. No.80 OF 2024

BETWEEN:
U. Srinu & Others
...Petitioners/ Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others
...Respondents/ Defendants No.1 to 12

To,
10. M/s. ANATHA SAI REALOTORS, having its office at H. No. 16-3-10/3/16, 2nd Floor, Sai Krupa Market, Malakpet, Hyderabad-500036. Represented by its Managing Partners 1). Sri. K. LINGA REDDY, Son of Late K. Narsi Reddy, aged about 69 years, Occ: Business, R/o. Plot No. 11, V.V Nagar, Street No. 8, Habsiguda, Hyderabad- 500007. 2) Sri. B. DAYANAND, S/o. of Late. B. Ramulu, aged about 72 years, Occ: Business, R/o. H. No. 1-5-38/17, Maruthi Nagar, Kothapet, Hyderabad, and 3) Sri. G. Sripathi, S/o. of Sri. G. Chandraiah, aged about 44 years, Occ: Business, R/o. H.No. 11-13-98/1, Vasavi Colony, Astha Lakshmi Temple, Kothapet, Hyderabad-500035.

NOTICE

Please take notice that, the above Petitioners/ Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.
(By the order of the court)
Sd/- **P. DAMODAR REDDY,** Advocate
#H.No.7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016. Cell: 9704638568.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
I.A. No.327 OF 2024
IN
O.S. No. 80 OF 2024

BETWEEN:
U. Srinu & Others
...Petitioners/ Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others
...Respondents/ Defendants No.1 to 12

To,
10. M/s. ANATHA SAI REALOTORS, having its office at H. No. 16-3-10/3/16, 2nd Floor, Sai Krupa Market, Malakpet, Hyderabad-500036. Represented by its Managing Partners 1). Sri. K. LINGA REDDY, Son of Late K. Narsi Reddy, aged about 69 years, Occ: Business, R/o. Plot No. 11, V.V Nagar, Street No. 8, Habsiguda, Hyderabad- 500007. 2) Sri. B. DAYANAND, S/o. of Late. B. Ramulu, aged about 72 years, Occ: Business, R/o. H. No. 1-5-38/17, Maruthi Nagar, Kothapet, Hyderabad, and 3) Sri. G. Sripathi, S/o. of Sri. G. Chandraiah, aged about 44 years, Occ: Business, R/o. H.No. 11-13-98/1, Vasavi Colony, Astha Lakshmi Temple, Kothapet, Hyderabad-500035.

NOTICE

Please take notice that, the above Petitioners/ Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.
(By the order of the court)
Sd/- **P. DAMODAR REDDY,** Advocate
#H.No.7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016. Cell: 9704638568.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
O.S.No. 80 OF 2024

BETWEEN:
U. Srinu & Others
...Petitioners/ Plaintiffs No. 1 to 21
And
Sri. Baddam Buchi Reddy & Others
...Respondents/ Defendants No.1 to 12

To,
10. M/s. ANATHA SAI REALOTORS, having its office at H. No. 16-3-10/3/16, 2nd Floor, Sai Krupa Market, Malakpet, Hyderabad-500036. Represented by its Managing Partners 1). Sri. K. LINGA REDDY, Son of Late K. Narsi Reddy, aged about 69 years, Occ: Business, R/o. Plot No. 11, V.V Nagar, Street No. 8, Habsiguda, Hyderabad- 500007. 2) Sri. B. DAYANAND, S/o. of Late. B. Ramulu, aged about 72 years, Occ: Business, R/o. H. No. 1-5-38/17, Maruthi Nagar, Kothapet, Hyderabad, and 3) Sri. G. Sripathi, S/o. of Sri. G. Chandraiah, aged about 44 years, Occ: Business, R/o. H.No. 11-13-98/1, Vasavi Colony, Astha Lakshmi Temple, Kothapet, Hyderabad-500035.

NOTICE

Please take notice that, the above Petitioners/ Plaintiffs have filed above petition to grant temporary injunction from alienating the petition schedule property against you and others, the said case stands posted to 22-06-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble Court on 22-06-2025 at 10:30 am either in person or through an advocate, failing which the matter will be decided ex-party.
(By the order of the court)
Sd/- **P. DAMODAR REDDY,** Advocate
#H.No.7-1-29, Flat No. BG-4, United Avenue North End, Leela Nagar, Ameerpet, Hyderabad, Telangana-500016. Cell: 9704638568.

## వీధి కుక్కల దాడిలో గొర్రెల మృతి



వీధి కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు

బడంగ్ పేట్, మే 28: మహేశ్వరం మండలం డిజి తాండలో రైతు డాక్య నాయక్‌కి చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడ్డాయి. 20 గొర్రెలకు పైగా గాయాలయ్యాయి. రాత్రి సమయంలో పడుకున్న తర్వాత వీధి కుక్కలు ముక్కుమ్మడిగా గొర్రెల మందపై దాడి చేశాయని రైతు డాక్య నాయక్ తెలిపారు. నాలుగు లక్షల వరకు నష్టం వాటిలిందని పేర్కొన్నారు. గొర్రెలు చనిపోవడంతో ఆ కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం లేచి తాము చూసేసరికి గొర్రెలు మృత్యువాత పడ్డాయని ఆవేదన చెందారు. వీధి కుక్కలను పట్టించుకోకపోవడం వల్లనే మాకు తీవ్ర నష్టం జరిగిందని డాక్య నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ గొర్రెలపైనే ఆధారపడి జీవించే వారమన్నారు.

## హాస్టల్ భవనాలకు అద్దెలు చెల్లించండి

### భవన యజమానుల ఆవేదన



ఎంపీ ఆర్. కృష్ణయ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న హాస్టల్ భవనాల యజమానులు

వనస్థలిపురం, మే 28 : ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో ఉన్న గురుకుల, బీసీ హాస్టళ్ల భవనాలకు అద్దెను చెల్లించాలని భవనాల యజమానులు డిమాండ్ చేశారు. మూడేళ్లుగా తమకు అద్దెలు రాకపోవడంతో కనీసం టాక్సులు కట్టలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. అధికారులు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. బుధవారం రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను కలిసి గోడు వెల్లబోసుకున్నారు. ప్రభుత్వంతో మాట్లాడి బిల్లులు విడుదల చేయించాలని విజ్ఞప్తి చేశారు. తాము బ్యాంకు ఈఎంఐ చెల్లించలేక పోతున్నామని, బ్యాంకులు భవనాలను సీజ్ చేసే ప్రమాదముందన్నారు. చదువుకునే విద్యార్థుల భవిష్యత్తును ప్రభుత్వం కాపాడాలని కోరారు. సీఎంతో మాట్లాడి బిల్లులు వచ్చేలా చూస్తానని ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం



కొత్తగూడలో లబ్ధిదారులకు మంజూరు పత్రాన్ని అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి

కందుకూరు, మే 20 : అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలో బుధవారం మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం కొబ్బరి కాయలు కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం సూచించిన విధంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. ఇష్టానుసారంగా ఇళ్లను నిర్మించుకోవద్దని పేర్కొన్నారు. ఇంటి నిర్మాణం చేపడితే దశలవారీగా రూ.5 లక్షల వరకు ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. కార్యక్రమంలో కందుకూరు, ఆకుల మైలారం గ్రామపంచాయతీ కార్యదర్శులు సురేందర్ గౌడ్, కుమ్మరి కృష్ణయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొక్క సంజీవరెడ్డి, సౌదపు శేఖర్ గౌడ్, బొక్క దామోదర్ రెడ్డి, ఎండి ఖదీర్, బొక్క ప్రభాకర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజేందర్ రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## భూమిని మా పేర్లపై రికార్డు చేయాలి

కందుకూరు, మే 28; భూమిని మా పేర్లపై రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని రైతు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. మండల పరిధిలోని ముచ్చర్ల పంచాయతీ అనుబంధ గ్రామం ఉట్లపల్లి గ్రామానికి చెందిన బొర్ర బుచ్చయ్య (భిక్షపతి) మాజీ సర్పంచ్ తేరేటి లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్ ల ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ. ముచ్చర్ల రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 288/11లో 5 ఎకరాల భూమి వారసత్వం నుండి వచ్చిందన్నారు. ఉట్లపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ల రాములు తప్పుడు ధృవీకరణ పత్రం ప్రొసిడింగ్ 1621/199 ను సృష్టించి 2006-07 సంవత్సరంలో తన పేరును రెవెన్యూ రికార్డులో నుండి తొలగించి, అతని పేరును నమోదు చేయించి పాసుపుస్తకాలు పొందాడని తెలిపారు. ఈ విషయంపై ఇబ్రహీంపట్నం కోర్టుకు వెళ్లి పిటిషన్ వేయడం జరిగిందని, కందుకూరు పోలీస్‌స్టేషన్లో భూమి అక్రమదారుడిపై కేసు నమోదు అయ్యిందని వివరించారు. 1325/2012తో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ఆర్డర్ కాపీ తీసుకున్నాని, దీని ద్వారా ఆర్డీఓ, తహసీల్దార్లకు ఆర్డర్ కాపీ పెట్టుకుంటూ దరఖాస్తు పెట్టుకున్నానని తెలిపారు. హైకోర్టులో కూడా పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా సిటీలో భూమికి నష్టపరిహారం ఇవ్వాలని కోరడం జరిందని బుచ్చయ్య తెలిపారు. మా భూమి అక్రమ దారుడినిపై చర్యలు తీసుకుని, న్యాయం చేయాలని రైతు కోరారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### విజయపురి కాలనీలోని

## నాలా సమస్యను పరిష్కరించాలి

ఆర్కే పురం, మే 28 . వర్షాకాలానికి ముందే సరూర్నగర్ డివిజన్ విజయపురి కాలనీలోని నాలా సమస్యను పరిష్కరించాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నాలా సమస్యను పరిష్కరించాలని మేయర్‌ని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కాలనీల్లో, బస్తీల్లో పాడైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. సరూర్‌నగర్ పోస్ట్ ఆఫీస్ చౌరస్తా నుంచి సార్నర్ చెరువు కట్ట వరకు రోడ్ వైడింగ్ చేపట్టాలని మేయర్‌కి వివరించినట్లు చెప్పారు. చౌడి అభివృద్ధి, పార్కుల అభివృద్ధికి కృషి చేయాలని మేయర్‌కి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ముందస్తు అభివృద్ధి పనులు చేయాలని కోరారు.



డివిజన్లోని సమస్యలను పరిష్కరించాలని మేయర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి అంజన్

## హస్తినాపురం అభివృద్ధికి సహకరించండి

వనస్థలిపురం, మే 28 : హస్తినాపురం డివిజన్‌లోని పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేసి సహకరించాలని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌ను బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే రహదారుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందజేశామన్నారు. అంతర్గత రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు.




జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్

## క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంఅండ్ హెచ్ఓ ఉమా గౌడ్

**మల్కాజిగిరి, మే 28:** క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో స్క్రీనింగ్ ద్వారా గుర్తించి చికిత్స అందించాలని డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఉమా గౌరీ సూచించారు. బుధవారం అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిత స్వచ్ఛంద సంస్థ, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సహకారంతో క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణా శిబిరంలో డీఎంఅండ్ హెచ్ఓ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎంఅండ్ హెచ్ఓ మాట్లాడుతూ డాక్టర్స్, స్టాఫ్‌నర్స్‌లకు క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ల వాడకంపై శిక్షణ ఇస్తున్నామన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్లు కుషాయిగూడ, అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అందజేశామన్నారు. ముందు జాగ్రత్తగా 35 సంవత్సరాల మహిళలు అందరూ పరీక్ష చేసుకోవాల న్నారు. కార్యక్రమం లో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ శోభారాణి, డాక్టర్ శ్వేత ,స్వర్ణలత ,అరుణ, రాణి ,ఎన్జీవో బాలచందర్ పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసంతో

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

**మేడ్చల్, మే 28:** రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని కలెక్టరేట్ గౌతమ్ పొట్రు అధికారులకు సూచించారు. సచివాలయం నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలనను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డీఆర్డీవో సాంబశివరావు, బీసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీలక్ష్మి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఎల్డీఎం, ఎస్సీ బాబు మోసిస్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారి కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్ పొట్రు, అధికారులు